మండలాలకు విద్యాశాఖ అధికారుల నియామకం

జి.కొమురయ్య

పీ నర్సయ్య

స్టేషన్ ఘన్‌పూర్/పాలకుర్తి/ కొడకండ్ల, సెప్టెంబర్ 25 : వివిధ మండలాలకు ఎంఈవోలను నియమిస్తూ విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ మండల ఇన్‌చార్జి ఎంఈవోగా జీ కొమురయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. చాగల్లు జడ్పీ హైస్కూల్ హెచ్ఎంగా విధులు నిర్వర్తిస్తున్న కొమురయ్య మండల నోడల్ అధికారిగా బాధ్యతలు నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో ఇన్‌చార్జి ఎంఈవోగా ఆయన సేవలందించనున్నారు. ఈ నేపథ్యంలో కొమురయ్యను యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్, మండల బాధ్యులు పూర్ణచందర్, ఎం రాము, వై రమేశ్, టీ కిరణ్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సంపత్, పలు పాఠశాలల హెచ్ఎంలు అభినందించారు. మరోవైపు పాలకుర్తి మండలం వావిలాల ఉన్నత పాఠశాల హెచ్ఎంగా విధులు నిర్వర్తిస్తున్న పోతుగంటి నర్సయ్యను మండల విద్యాశాఖ అధికారిగా నియమించారు. కొడకండ్ల మండలానికి నోడల్ ఆఫీసర్‌గా ఉన్న గ్రేస్ కాజీయా రాణిని ఎంఈవోగా నియమించగా బుధవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. దేవరుప్పుల మండలానికి చిన్నమడూరు ఉన్నత పాఠశాలలో విధులు నిర్వరిస్తున్న కళావతిని మండల విద్యాశాఖ అధికారిగా నియమించారు.

ఎమ్మెల్యే పల్లాను కలిసిన ఆర్యవైశ్య మహాసభ నాయకులు

ఎమ్మెల్యే పల్లాతో ఆర్యవైశ్య సంఘం నాయకులు

జనగామ, సెప్టెంబర్ 25 (నమస్తే తెలంగాణ) : ఆర్యవైశ్య మహాసభ జిల్లా గౌరవాధ్యక్షుడిగా, అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన జైన రమేశ్, గంగిశెట్టి ప్రమోద్‌కుమార్ బుధవారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఆర్యవైశ్య సంఘం నాయకులను సన్మానించారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్ష పదవికి జైన రమేశ్, గంగిశెట్టి ప్రమోద్‌కుమార్ పోటీ పడడ్డారు. లక్కీడ్రా పద్ధతిలో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా గౌరవాధ్యక్షుడిగా జైన రమేష్, అధ్యక్షుడిగా ప్రమోద్‌కుమార్ ఎన్నికయ్యారని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు పార్శి కమల్ కుమార్ ప్రకటించారు. ఈ సందర్భంగా సంఘం నూతన కమిటీ ఎమ్మెల్యే పల్లాను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, చాంబర్ ఆఫ్ కామర్స్ జనగామ అధ్యక్షుడు పోకల లింగయ్య, గౌరవాధ్యక్షుడు పజ్జూరి గోపయ్య, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు జొన్న రాజేశ్వరరావు, మహాసభ మాజీ అధ్యక్షుడు మహంకాళి హరిశ్చంద్ర గుప్తా, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు బిజ్జాల నవీన్ కుమార్, లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ అధ్యక్షుడు ఎడమ సంజీవ రెడ్డి తదితరులు వీరిని ఘనంగా సన్మానించారు.

పత్తి, వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

నర్మెట, సెప్టెంబర్ 25 : పత్తి, వరి పంటలకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక కేంద్రం భువనగిరి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ అనిల్‌కుమార్ అన్నారు. నర్మెట, తరిగొప్పుల మండలాల్లో బుధవారం క్షేత్ర స్థాయిలో పత్తి, వరి పంటలను ఆయన పరిశీలించారు. పత్తిలో బ్యాక్టీరియా వల్ల మచ్చ, కాయకుళ్లు తెగులు, పూత, గూడ, కాయ రాలడం గమనించి సూచనలు చేశారు. దీని నివారణకు ఎకరానికి స్ట్రెప్టోసైక్లిన్ 20 గ్రాములు, కాపర్ ఆక్సిక్లోరైడ్600 గ్రాములు కలిపి పిచికారీ చేయాలని అనిల్‌కుమార్ సూచించారు. వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు ఎకరానికి 100 గ్రాముల కొర్టాప్ హైడ్రోక్లోరైడ్ లేదా 60 మి.లీ. క్లోరాన్ ట్రానిల్ ప్రోల్‌ను పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ఎస్ బీనా, నర్మెట ఏవో సంతోషి, ఏఈవోలు అమల, రేష్మా, ప్రవళిక, అభ్యుదయ రైతులు రాంరెడ్డి, రమేశ్, రాకేశ్, హనుమారెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

CHANGE OF NAME
★ I, GANDRA UMARANI W/o Narayana Rao Pamera, R/o H.No. 7-32, Bollonipalli, Post: Gatlanarsingapur, Mdl Bheemadevarapally, Dist.: Hanamkonda - 505497. Declare that I Changed my name from GANDRA UMARANI to PAMERA UMARANI
NTW-000

CHANGE OF NAME
★ I, THOTA SHIVA KUMAR (New Name), previously called THOTA SHIVA (Old Name), and R/o H.No. 33-5-65/116, Adarsha Colony, Laxmpur, Thimmapur Haveli, Khila Warangal Mdl, Warangal Dist.-506005. T.S., India and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★I, MOHAMMED YAQUB, S/o. ABDUL HAMEED, R/o. H.No.14-6-142, Nizampura, Warangal - 506002, Telangana, India have changed my name to MOHAMMED YAKUB PASHA and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★I, SHAHNAAZ SULTANA W/o MOHAMMED YAKUB PASHA, R/o. H.No.14-6-142, Nizampura, Warangal, Warangal - 506002, T.G, India have changed my name to SHAHNAZ SULTANA and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★I, KOUSAR, W/o. MOHAMMED MUSTAFA ALI, R/o. H.No.11-24-222, Deshaipet Road, Pochamma Maidan, Warangal - 506002, T.G., India have changed my name to KOUSAR MOHAMMED and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★I, MUSTAFA ALI, S/o. SHAIK MADAR, R/o. H.No. 11-24-222, Deshaipet Road, Pochamma Maidan, Warangal 506002, Telangana, India have changed my name to MOHAMMED MUSTAFA ALI and solemnly declare.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

మహిళ లు ఆర్థికాభివృద్ధి సాధించాలి

వరంగల్ ఎంపీ కడియం కావ్య

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా, చిత్రంలో ఎంపీ కడియం కావ్య

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 25 : మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో చాకలి ఐలమ్మ మహిళా సమాఖ్య 8వ వార్షిక మహాసభను జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీ కావ్య, విశిష్ట అతిథిగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా హాజరయ్యారు. కావ్య మాట్లాడుతూ 'మహిళా శక్తి' పథకంతో ప్రతి మహిళ వ్యాపారవేత్త కావాలని, ప్రభుత్వ సహకారంతో అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. మహిళలను సంఘటితపర్చి వారు ఆర్థిక పురోగతి సాధించేలా 'మహిళ శక్తి' పథకాన్ని ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. మైక్రో ఎంటర్ ప్రైజెస్ ద్వారా మహిళలు విభిన్న యూనిట్లు ఏర్పాటు చేసేలా ప్రభుత్వం ఆర్థికతోడ్పాటునందిస్తుందని తెలిపారు.

మహిళలు రుణాలు పొందేలా చూడాలి : కలెక్టర్

మహిళా సంఘాల సభ్యులు బ్యాంకు రుణాలు పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న ఉత్పత్తులనే యూనిట్లుగా చేపట్టి ఆర్థిక ప్రగతి సాధించాలని కోరారు. రుణాల రికవరీ పెరిగిందని, భవిష్యత్తులో రికవరీ అనేపదం ఉండరాదని పేర్కొన్నారు. రూ.2 లక్షల రుణాలు పొందే మహిళలు రూ. 5 లక్షల రుణాలు పొందేందుకు, రూ.5 లక్షల రుణాలు పొందే మహిళలు రూ.10 లక్షలు పొందేలా అభివృద్ధి సాధించాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మహిళా సంఘాల ఆధ్వర్యంలో విజయవంతంగా యూనిఫామ్స్ కుట్టి అందజేసినందుకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, డీఆర్డీవో వసంత, జడ్పీ సీఈవో సరిత, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

'మహిళా శక్తి' క్యాంటిన్ ప్రారంభం

జనగామ కలెక్టరేట్‌లో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో గంగోత్రి మహిళ సంఘం ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్‌ను బుధవారం వరంగల్ ఎంపీ కడియం కావ్య, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ అవసరాలనిమిత్తం కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలతో పాటు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మహిళా శక్తి క్యాంటిన్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం అతిథులు క్యాంటిన్‌లో భోజనం చేశారు.

సీజనల్ కాంగ్రెస్ నాయకుల్లారా.. ఖబడ్దార్

- కొమ్మూరిపై ఆరోపణలను సహించం
- జనగామ మున్సిపల్ వార్డుల అధ్యక్షుల హెచ్చరిక

జనగామలో సమావేశమైన కాంగ్రెస్ పట్టణ వార్డు కమిటీ అధ్యక్షులు

జనగామ, సెప్టెంబర్ 25 (నమస్తే తెలంగాణ) : 'సీజనల్ నాయకులుగా పేరొందిన కొందరు కాంగ్రెస్ వ్యతిరేకుల్లారా ఖబడ్దార్ .. డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు..' అని జనగామ పట్టణంలోని 30 వార్డుల అధ్యక్షులు హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం వారు సమావేశమై ఒక ప్రకటన విడుదల చేశారు. కొమ్మూరి నాయకత్వాన్ని బలపరుస్తూ ఆయా వార్డుల అధ్యక్షులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. 15 ఏళ్లుగా జనగామలో కాంగ్రెస్‌లో గ్రూపులు తయారుచేసి పార్టీ ఓటమికి కారణమవుతూ భ్రష్టుపట్టిస్తున్న నాయకులపై అధిష్టానం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కొమ్మూరి రాజకీయ ఎదుగుదల, ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలను చూసి ఓర్వలేక ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ, లోకసభ ఎన్నికల్లో ప్రత్యర్థి పార్టీలకు వత్తాసు పలికి కాంగ్రెస్ ఓటమికి కారణమైన వారిపై పీసీసీ, క్రమశిక్షణ సంఘానికి ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు.

మానసిక వికాసానికి క్రీడలు దోహదం

ఆర్డీవో డీఎస్ వెంకన్న

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో డీఎస్.వెంకన్న

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 25 : మానసిక వికాసంతోపాటు దేహదారుఢ్యానికి క్రీడలు దోహదపడుతాయని స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న అన్నారు. బుధవారం మండలంలోని శివునిపల్లి జడ్పీ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు కుసుమ రమేశ్ అధ్యక్షతన 14 నుంచి 17 ఏళ్లలోపు బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీల్లో క్రీడాకారుల ఎంపిక పోటీలు ప్రారంభమయ్యాయి. వెంకన్న మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎంపిక చేయాలన్నారు. క్రీడల నిర్వహణ కమిటీ మండల కన్వీనర్ కొండ రవి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సీఐ వేణు, ఎంపీడీవో విజయశ్రీ, ఇన్‌చార్జి మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సంపత్‌కుమార్, శివునిపల్లి అధ్యక్షుడు ఎండీ దస్తగిరి, వివిధ పాఠశాలల పీడీలు శ్రీనివాస్, చంద్రశేఖర్ రెడ్డి,వెంకటేశ్వర్లు, ప్రమోద్ రెడ్డి, సుభాష్, సుధాకర్, చందర్, అశోక్, రమేశ్, రాజు, మహేందర్, మంజుల, కొమురమ్మ పాల్గొన్నారు.

సీపీకి పూల మొక్కను ఇస్తున్న సీఐ అబ్బయ్య

వరంగల్ సీపీని కలిసిన నర్మెట సీఐ అబ్బయ్య

నర్మెట, సెప్టెంబర్ 25: వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను నర్మెట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం అబ్బయ్య బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సీఐగా బాధ్యతలు చేపట్టిన అనంతరం సీపీని కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా అంబర్‌కిశోర్ఝా మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చూడాలని కోరారు.

ఐటీఐల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 25 : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ కళాశాలల్లో ఐదో విడుత ప్రవేశానికి అర్హులైన విద్యార్థుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బుధవారం జిల్లా కన్వీనర్, ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ (ఆలేరు) బీ హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న ఉదయం 11 గంటల వరకు https//iti. telangana.gov.in వెబ్‌సైట్‌లో ఒరిజినల్ సర్టిఫికెట్స్‌ను అప్‌లోడ్ చేసి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అదేరోజు మధ్యాహ్నం ఒంటిగంట లోపు ఆన్‌లైన్ దరఖాస్తు పత్రంతో పాటు విద్యార్హత ఒరిజినల్స్ అండ్ జిరాక్స్ సర్టిఫికెట్లతో సంబంధిత ఐటీఐ కళాశాలల్లో వాక్ ఇన్ అడ్మిషన్‌కు విద్యార్థులు హాజరుకావాలని సూచించారు.

డీసీసీబీలో డిపాజిట్లపై అధికంగా వడ్డీరేట్లు

బచ్చన్నపేట, సెప్టెంబర్ 25: ఖాతాదారులు డిపాజిట్ చేసే సొమ్ముకు అధిక మొత్తంలో వడ్డీరేట్లు ఇచ్చే ఏకైక బ్యాంకు డీసీసీబీ అని బ్రాంచి మేనేజర్ కాపర్తి సంపత్ అన్నారు. మండల కేంద్రంలోని సొసైటీని బుధవారం సందర్శించిన అనంతరం ఆయన రైతులతో మాట్లాడారు. బచ్చన్నపేట సొసైటీ పరిధిలోని 1,450 మందికి వ్యవసాయ రుణాలు, రైతు కుటుంబాల పిల్లలకు విదేశాల్లో ఉన్నత చదువులకు రుణాలు, గొర్రెలు, డైరీ ఫాం , ఇండ్ల నిర్మాణం, భూమి డెవలప్‌మెంట్‌కు రుణాలు అందజేసినట్లు తెలిపారు. చేర్యాల, బచ్చన్నపేట పరిధిలోని 420 మందికి భూమి మార్టిగేజ్ చేసుకుని రుణాలిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో బాలస్వామి పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో ఫార్మసిస్ట్‌డే ..

బచ్చన్నపేట, సెప్టెంబర్ 25: అంతర్జాతీయ ఫార్మసిస్ట్ డే ను పురస్కరించుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం వేడుకలు జరుపుకున్నారు. ఫార్మసిస్ట్ బొడ్డు శ్రీనివాస్, నాగేశ్, లలిత నేతృత్వంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ఫార్మసిస్ట్‌లది ముఖ్యమైన పాత్ర అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సృజన, మాసన, సిద్ది సుదర్శన్, ఉద్యోగులు అన్నాంబిక పాల్గొన్నారు.

27న విద్యార్థి గర్జన : ఎస్ఎఫ్ఐ

రఘునాథపల్లి, సెప్టెంబర్ 25 : ఈ నెల 27న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన విద్యార్థి గర్జనను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పొదల లవకుమార్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే సభకు విద్యార్థులు వేలాదిగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంశీతేజ, రవికిరణ్, అజయ్, కృష్ణవేణి పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

రఘునాథపల్లి, సెప్టెంబర్ 25 : రిజర్వాయర్‌లో పడి మహిళ ఆత్మహత్య కు పాల్పడిన ఘటన మండలంలోని చర్లతండాలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చర్లతండాకు చెందిన గుగులోత్ సుక్కమ్మ (46) పదిహేనేళ్లుగా షుగర్ వ్యాధితో బాధపడుతున్నది. మందులు వాడినా నయం కాకపోవడంతో ఆరోగ్యం క్షీణించింది. దీంతో జీవితంపై విరక్తి చెందిన సుక్కమ్మ ఆశ్వరావుపల్లి రిజర్వాయర్‌లో పడి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి కుమారుడు పరమేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నిబంధనల మేరకు ఎల్ ఆర్ఎస్ చేయించాలి : ఎంపీడీవో

దేవరుప్పుల, సెప్టెంబర్ 25: ఖాళీ ప్లాట్ల ఓనర్లు నిబంధనల మేరకు ఎల్ఆర్ఎస్ చేయించుకోవాలని ఎంపీడీవో లక్ష్మీనారాయణ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించగా తహసీల్దార్ హుస్సేన్ పాల్గొన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ తమ ప్లాట్లకు ఎల్ఆర్ఎస్ చెల్లించిన వారి జాబితాను గ్రామపంచాయతీల్లో ప్రదర్శించామన్నారు. ఇందులో పేర్లున్న వారు రిజిస్ట్రేషన్ డ్యాంకుమెంట్లు, ఈసీ, లేఅవుట్, ప్లాట్ కొలతల రికార్డులతో పంచాయతీ కార్యదర్శిని కలిస్తే తమ ప్లాట్ వద్ద ఫొటోతో ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేస్తారని ఆయన తెలిపారు. అనంతరం నీటిపారుదల శాఖ అధికారులు పరిశీలించి చెరువు శిఖంలో లేకుంటే ధృవీకరణ పత్రం ఇస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సురేశ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ మల్లేశ్ పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ప్రధాని మోదీ

మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు అబ్బాస్

జఫర్‌గఢ్, సెప్టెంబర్ 25 : పేదల సమస్యలను పట్టించుకోని ప్రధాని మోదీ దేశంలోని కార్పొరేట్ సంస్థలకు, బడా పెట్టుబడిదారులకు తొత్తుగా వ్యవహరిస్తున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్, జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి విమర్శించారు. మంగళవారం మండలంలోని తమ్మడపల్లి(జీ) గ్రామ మహాసభను వడ్లకొండ సుధాకర్ అధ్యక్షతన నిర్వహించగా, పార్టీ జెండాను ఉప్పునూతుల మల్లయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్విస్ బ్యాంకులోని నల్లధనాన్ని బయటకి తెచ్చి జనధన్ ఖాతాల్లో జమ చేస్తామని మోదీ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా అరికట్టడడం లేదన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలు దాటుతున్నా హామీలను అమలు చేయలేదన్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం గ్రామ కార్యదర్శిగా వడ్లకొండ సుధాకర్, శాఖ కార్యదర్శులుగా వేల్పుల పెద్ద రాములు, చిలువేరు మల్లేశ్, ముక్కెర రాజు, రాపర్తి రజిత, గుర్రపు శృతిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాపర్తి రాజు, రాపర్తి సోమయ్య, అహల్య, చందు నాయక్, ఎండీ షబానా పాల్గొన్నారు.

క్వాలిఫైడ్ డాక్టర్ల పేరుతో రోగుల ప్రాణాలతో చెలగాటం

పట్టించుకోని వైద్యాధికారులు

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 25 : క్వాలిఫైడ్ డాక్టర్లమని చెబుతూ రోగుల ప్రాణాలతో కొందరు ఆర్ఎంపీలు చెలగాటమాడుతున్నారు. రకరకాల వైద్య పరీక్షల పేరిట డబ్బులు గుంజుతూ ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్న వైనం మండలంలో నెలకొంది. వివరాల్లోకి వెళ్తే.. వైద్య ఆరోగ్య శాఖ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకున్నాకే ప్రైవేట్‌గా దవాఖానలు ఏర్పాటు చేయాలి. కొందరు బీఏఎంఎస్, ఎంబీబీఎస్, డీజీవో, పీజీ వంటి కోర్సులు చదవకున్నా దవాఖానలు ఏర్పాటు చేసి రోగుల నుంచి వేలాది రూపాయలను ఫీజుగా వసూలు చేస్తున్నారు. వచ్చిరాని మందులు రాస్తూ వారి ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారనే ఆరోపణలున్నాయి. స్టాండర్డ్ మందులకు బదులు జనరిక్‌వి ఇస్తూ పేషంట్ల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఎలాంటి శిక్షణ లేకున్నా రోగుల రక్త నమూనాలు సేకరించి తమ ఇష్టానుసారంగా రిపోర్టులు రాస్తున్నారు. కొందరు ఆర్ఎంపీల సహకారంతో డివిజన్ కేంద్రంలో ప్రైవేటు ల్యాబ్‌లు, ప్రైవేటు ఆసుపత్రు లు నిర్వహిస్తూ రోగుల ఆరోగ్యాన్ని క్షీణింప చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో అనేక మంది ఆర్థికంగా నష్టపోతున్నారని వారు ఉదహరిస్తున్నారు.

విచారణ చేపట్టి చర్యలు తీసకుంటాం..
– డాక్టర్ సుధీర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో

ఎలాంటి అనుమతులు లేకుండా ప్రైవేట్ దవాఖానలు నిర్వహిస్తున్న వారిపై గతంలో తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకున్నాం. క్వాలీఫైడ్ డాక్టర్ల పేరుతో కొందరు ఆర్ఎంపీలు వైద్యం చేస్తున్న విషయం మా దృష్టికొచ్చింది. వైద్య ఆరోగ్యశాఖ నుంచి అనుమతులు లేకుండా రక్త పరీక్షలు నిర్వహిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిసింది. చికిత్స చేయడం మా దృష్టికి రాలేదు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటం.

29న వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

ఐలమ్మ విగ్రహం వద్ద ఏర్పాట్లు చేస్తున్న నాయకులు

జనగామ, సెప్టెంబర్ 25 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను రజక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 29న మీసేవ సమీపంలో ఘనంగా నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను సంఘం నాయకులు బుధవారం పరిశీలించారు. జనగామ, నర్మెట, తరిగొప్పుల, బచ్చన్నపేట, జనగామ మండలాల నుంచి రజక బంధువులు తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమకారులు, కవులు, కళాకారులు పెద్దసంఖ్యలో ఐలమ్మ జయంతి వేడుకలకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ఉల్లెంగుల నర్సింహులు(తాత్రే), కృష్ణ, నర్సయ్య, నర్సింగ్, శ్రీను, రాజు సారయ్య, నర్సింహులు, సత్యనారాయణ, రామకృష్ణ, శ్రీనివాస్, రమేశ్ పాల్గొన్నారు.

వెల్దండ ప్రభుత్వ పాఠశాలలో వైద్య పరీక్షలు

వెల్దండలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

నర్మెట, సెప్టెంబర్ 25: మండలంలోని వెల్దండ జడ్పీ ఎస్ఎస్ పాఠశాల, మాన్‌సింగ్ తండాలోని కస్తూర్బా బాలికల ఆశ్రమ పాఠశాలలో కంటి పరీక్షలను బుధవారం నిర్వహించారు. రాష్ట్రీయ స్వస్థ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులందరికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఫార్మసిస్టు వెలంగిణి, ఏఎన్ఎం కల్యాల రజిత పాల్గొన్నారు.

నేడు హైదరాబాద్‌లో పాడిరైతుల ధర్నా

జనగామ, సెప్టెంబర్ 25 (నమస్తే తెలంగాణ) : పాడి రైతుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ పాల ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 26న హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ వద్ద నిర్వహించే ఆందోళనకు తరలిరావాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పాడి రైతులకు ఐదు బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో రైతాంగం ఆందోళన చెందుతున్నదని పేర్కొన్నారు. పాడి రైతులకు బిల్లులను 15 రోజులకు ఒకసారి ఖాతాలో జమచేయాలని, లీటరుకు 5 రూపాయల ప్రోత్సాహకం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పాడి సంరక్షణ మందులు, గడ్డి విత్తనాలు 50 శాతం సబ్సిడీపై ఇవ్వాలని, పాల టెస్టర్లు, చాప్ కట్